క్లుప్తంగా

తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని అంపురం సచివాలయం పరిధి కొత్తంపురం గ్రామానికి చెందిన మద్ది భగవాన్(43) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయనకు మంజూరైన వైఎస్సార్ బీమా పథకం తక్షణ సాయం రూ.10 వేలును ఆయన భార్య మద్ది భూలక్ష్మికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నేత మద్ది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దళిత ఎమ్మెల్యేపై దాడి అప్రజాస్వామ్యకం

టెక్కలి: అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేపై దాడి చేయడం అప్రజాస్వామ్యకమని టెక్కలి ఎంపీపీ అట్ల సరోజనమ్మ అన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. స్పీకర్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించిన టీడీపీ ఎమ్మెల్యేలను అడ్డుకున్న వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై దాడి చేయడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కుళాయిలు ప్రారంభం



మంచినీటి ట్యాంకర్ ప్రారంభిస్తున్న గోపి

కాశీబుగ్గ: ఉగాది పర్వదినం సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూది కొండ త్రినాథులు మందిరం వీధిలో కుళాయిలను వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి శిష్టు గోపిల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. వీటిని ప్రజల సహకారంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బగాది సింహాచలం, మాణిక్యం, సారథి, మార్పు కృష్ణ, తోట లక్ష్మణ, బలగ మోహన్, పసుపురెడ్డి శ్రీను, బలగ నీలం తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే బంద్'

మందస: సమస్యల పరిష్కారానికే బంద్ నిర్వహిస్తున్నట్లు కలువమ్మ తల్లి సెంట్రింగ్ యూనియన్ నాయకులు గుంపు ప్రకాశరావు, నాగేశ్వర నిరాకర్‌లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవాణా, లేబర్, ముడి సరుకుల రేట్లు పెరిగిన కారణంగా ప్రస్తుతం ఇస్తున్న రేట్లు గిట్టుబాటు కావడం లేదన్నారు. కొత్తగా ధరలను పెంచాలని కోరారు.

కొత్తమ్మ తల్లి సన్నిధిలో పీడీ చిట్టిరాజు



కొత్తమ్మ తల్లిని దర్శించుకున్న పీడీ చిట్టిరాజు తదితరులు

కోటబొమ్మాళి: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయనను సాదరంగా ఆహ్వానించి దర్శనం చేయించారు. అమ్మవారి దర్శనం అనంతరం చిన్నబమ్మిడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయనతో పాటు ఏపీవో హరిప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

కృష్ణారావుకు ఉగాది పురస్కారం



కృష్ణారావును సత్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

కవిటి: మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన సీనియర్ మృదంగ విద్వాంసుడు బొంతలకోటి కృష్ణారావుకు అరసవెల్లి సూర్యనారాయణస్వామి సన్నిధిలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఉగాది పురస్కారాన్ని బుధవారం అందజేశారు. సూర్యనారాయణ స్వామి దేవస్థానం ఏర్పాటు చేసిన అవార్డు తనకు దక్కడంపై కృష్ణారావు ఆనందం వ్యక్తం చేశారు.

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

నరసన్నపేట: జాతీయ రహదారికి ఆనుకుని కల్యాణి డాబా ఎదురుగా ఉన్న శ్మశానానికి రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని సర్పంచ్ బూరల్లి శంకర్ తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపడుతున్న ఈ పనులను బుధవారం ప్రారంభించారు. పెద్దపేట, జగన్నాథపురం, మారుతీనగర్ నెయ్యిల, కిలిగి, బండివీధి, సౌభాగ్యలక్ష్మీనగర్, శ్రీరామనగర్‌లకు చెందిన శ్మశానానికి సరైన రోడ్డు లేక వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆదేశాల మేరకు ఈ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు.



కవిటి: చంద్రశేఖర ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం



కవిటి: కొత్తపుట్టుగలో ఉగాది సంబరాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



టెక్కలి: సత్యసాయి శాంతి సుధా మందిరంలో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కొంగొత్త ఆశలతో...!

ఉగాది సందర్భంగా పల్లెలు.. పట్టణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శోభకృత్ నామ సంవత్సర వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. భక్తులతో ఆలయాలు కళకళలాడాయి. పురోహితుల పంచాంగ శ్రవణాలతో ఊరూరు సందడిగా కనిపించింది. ఈ ఏడాది రాశి ఫలాలు తెలుసుకోవడానికి ప్రజలు ఉత్సుకత చూపారు. ఉగాది పచ్చడిని ఆనందంగా సేవించారు. రైతులు ఏరువాకను ప్రారంభించి పంటలు బాగా పండాలని భూమాతకు మొక్కుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో పంచాంగ శ్రవణకర్త జ్యోష్యుల లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



టెక్కలి: పరమానందయ్య శిష్యుల కథ నాటకం వేస్తున్న చిన్నారులు



కాశీబుగ్గ: సీనియర్ రచయిత బమ్మిడి సుబ్బారావును సత్కరిస్తున్న జన జాగృతి సభ్యులు



టెక్కలి: సాయికృష్ణా యోగా మందిరంలో గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు



టెక్కలి: సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న వివిధ సమితుల ప్రతినిధులు



ఇచ్ఛాపురం: ఉగాది వైభవాన్ని వివరిస్తున్న తెలుగు కవి కేశవరావు

భారీ వర్షం



వజ్రపుకొత్తూరు: పూండి ఉద్దానం ప్రాంతంలో కురుస్తున్న వర్షం



కవిటి: విరిగిన విద్యుత్ స్తంభం



కాశీబుగ్గ: కేటీరోడ్డులో కురుస్తున్న వర్షం

వజ్రపుకొత్తూరు: మండలంలోని ఉద్దాన ప్రాంతంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. సమారు రెండు గంటల పాటు కురిసిన వర్షానికి చెరువులు, వాగుల్లో నీరు చేరింది. జీడి మామిడికి ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు. అమలపాడు, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు, పూండి, దేవునల్తాడతో పాటు పలాస నియోజకవర్గంలో వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో బుధవారం భారీవర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురవడంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

విరిగిన విద్యుత్ స్తంభం

కవిటి: మండలంలో బుధవారం వీచిన ఈదురుగాలులకు కవిటి గ్రామ సచివాలయం-1 వీధిలో ఉన్న పెద్దచెట్టు కొమ్మ విద్యుత్ లైన్‌పై విరిగిపడింది. దీంతో విద్యుత్ తీగలు తెగిపడడంతో పాటు ఒక స్తంభం విరిగిపోయింది. స్థానిక ఇన్‌చార్జి ఇంజినీర్ ఎం. నేతాజీ సిబ్బందిని అప్రమత్తం చేసి విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. దాదాపు మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

బడ్డిపోలమ్మ ఉత్సవాల్లో మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పలాస బడ్డిపోలమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు, మున్సిపల్ చైర్మన్ గిరిబాబులను కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం అమ్మవారిని మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



మంత్రి అప్పలరాజును సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

వెండి బహూకరణ

టెక్కలి: స్థానిక లక్ష్మీ నృసింహస్వామి కిరీటానికి అవసరమైన వెండిని పట్టణానికి చెందిన వేంకటేశ్వర భక్త మండలి సభ్యులు సమకూర్చారు. బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రామ్మోహన్‌రావు చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ టంకాల పావని రాణి, వేంకటేశ్వర భక్త మండలి ప్రతినిధులు శ్రీపాద సోమశేఖర శాస్త్రి, వెంకటరమణాచార్యులు, మూల వేమనరావు, పి.సింహాచలం, టి.బి.జి. గుప్తా, రామ్‌ప్రసాద్, కృష్ణ, మాధవ్ పాల్గొన్నారు.



వెండిని అందజేస్తున్న దృశ్యం

శ్రీరామనవమి ఉత్సవాలకు శుభరాట

కంచిలి: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహణ కోసం బుధవారం శుభరాట వేశారు. కంచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు గణప పాపారావు, రాజీ దంపతుల చేతులమీదుగా పూజ నిర్వహించారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ నేతలు ఇప్పిలి కృష్ణారావు, కొత్తకోట శేఖర్, టీడీపీ నేత బుడ్డపు కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, సాహుకారి సోమేశ్వరరావు, తిరుపతి, పలాస రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ క్లర్క్ ఎం.ఉమామహేశ్వరరావు, విశ్రాంత స్టేషన్ మాస్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

కంచిలి: మండల కేంద్రంలోని కంచమ్మ తల్లి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ఆనందగా ఉగాది వేడుక..

సోంపేట: మండలంలో ఉగాది పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.



సోంపేట: పూజలందుకుంటున్న జలంత్ర సోమపోలమాంబ దేవి



కంచిలి: పూజలందుకుంటున్న కంచమ్మ తల్లి

ఆత్మీయ సమ్మేళనం



సంఘం పెద్దలను సన్మానిస్తున్న దృశ్యం

కవిటి: ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లోని వివిధ గ్రామాల్లో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రెండు దశాబ్దాలుగా సంఘం ప్రతినిధులు అందజేసిన సేవలు అమూల్యమైనవని వక్తలు కొనియాడారు. సన్యాసిపుట్టుగలోని సంఘం కార్యాలయం వద్ద ఆత్మీయ కలయిక బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో కుల సంఘాలకు పెద్దగా పని చేసిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో 15 సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

గిరిజనులు సంఘటితం కావాలి

సారవకోట: తమ హక్కుల సాధనకు గిరిజనులందరూ సంఘటితం కావాలని గిరిజన ఐక్యవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్.హేమలత అన్నారు. మండల కేంద్రంలో గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు ఆర్థిక, సామాజికాభివృద్ధి సాధించేందుకు కలిసి పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ట్రైకార్ రుణాలు మంజూరు చేయడం లేదని, వాటిని మంజూరు చేయాలన్నారు. గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి గుజ్జువాడ సోమేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మీనారాయణ, జన్ని రామారావు, బెల్లికోల దండాశి, మెండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బోన్ క్యాన్సర్ చిన్నారికి ఆర్థికసాయం

పాతపట్నం: మండలంలోని పెద్దలోగిడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని దేవిక బోన్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఆమెకు పాతపట్నం సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి దేవికకు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.



దేవికకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

తాగునీటి బోరు ఏర్పాటు



తాగునీటి బోరు ప్రారంభిస్తున్న ఆదిరెడ్డి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని కొండపోలమ్మ అమ్మవారి ఆలయం వద్ద తాగునీటి బోరును వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేశారు. ఈ బోరును ఉగాది పురస్కరించుకొని బుధవారం ప్రారంభించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బోరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కవిటి: మండలంలోని బొరివంకకు చెందిన బలగ వాసు ఇటీవల కిడ్నీవ్యాధి బారినపడి మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు రూ.2000 ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన మద్దిల శంకరరావు రెండు నెలలకు సరిపడే రేషన్ సరుకులను అందించారు. దాతలకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

ఆకట్టుకున్న మహాగళార్చన



కోలాటమాడుతున్న చిన్నారులు



మహాగళార్చనలో పాల్గొన్న భజగోవిందం సభ్యులు

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరాలయంలో ఉగాది సందర్భంగా భజగోవిందం సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన గోవింద నామాల మహాగళార్చన ఆకట్టుకుంది. వందలాది మంది భజగోవిందం సభ్యులు పాల్గొని సామూహికంగా గోవింద నామాలు పలికారు. గంట కాలం కొనసాగిన గోవిందనామాల గళార్చనతో ఆలయం ప్రాంగణం మార్మోగింది. అనంతరం జోష్యుల సుందర వేణుగోపాలశర్మ పంచాంగ శ్రావణం నిర్వహించారు. భజగోవిందం సేవా సమితి సభ్యులు గొండు స్వామిబాబు, శిమ్మ లక్ష్మణరావు, గుంటక శ్రీధరరావు, ఉప్పాడ వెంకటరావు, సంతోషి తదితరులు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనరసింహ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. రామావతారంలో వేంకటేశ్వర స్వామి దర్శనం ఇచ్చారు.

ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు



ఇచ్ఛాపురం రూరల్: ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంచిలి: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్తు రామారావును కొత్తపుట్టుగలోని ఆయన స్వగృహంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, కొణపల సురేష్, ఇప్పిలి కృష్ణారావు, కొత్తకోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: జిల్లాలో నర్తు రామారావుకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి బీసీల పక్షపాతిగా రుజువు చేసుకున్నారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. బుధవారం ఉగాది సందర్భంగా మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ నర్తు రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆమెతో పాటు పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ ఆశి మంధాకిని, ఆశి కృష్ణారెడ్డి, ఇసురు యాదవరెడ్డి, రాంగాల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు ఎమ్మెల్సీ నర్తు రామారావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు పరపటి కోటిరెడ్డి, 18 వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, నేతలు కిరణ్ బెహర, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: నర్తు రామారావుకి అభినందనలు తెలుపుతున్న నాయకులు



కంచిలి: ఎమ్మెల్సీ రామారావుకు సన్మానిస్తున్న కంచిలి మండల నేతలు